# పరిచయం

దేవుని స్వభావాన్ని చర్చించడంలో జాగ్రత్త అవసరం "ప్రకృతి" అంతటికి అతీతుడైన (Being) జీవికి వర్తింపజేయడంలో మొదటిగా, "స్వభావ" మనే పదం తగినదైయుండక పోవచ్చు. దేవుని అతీత తత్వం[1] ప్రతివైపున వ్యక్తపరచబడుతుంది, అందులో ప్రత్యేకించి లేఖనాల్లో (ఉదాహరణకు యెహోషువ 2:11). గనుక, దేవుడు "సాధారణమైన" వాడే కాదు; ఆయన సహజత్వానికంతటికి పైగానున్నవాడు. ఆయన ప్రకృతికి అతీతుడు.

రెండవది, అతీతుడైన (లోకానికి పైగానున్న) దేవుడు లోకంలో (అంతర్వర్తితమై) ఉంటాడో వివరించే ప్రయత్నంలో జాగ్రత్త అవసరమైయుంటుంది. "ఇక్కడ," "అక్కడ" ఉండే జీవిని గూర్చిన ఆలోచన నిలకడగా ఉండడం కష్టమైయున్నా, ఈ సత్యం అపొ. 17:27లో వ్యక్తపరచబడింది. ఈలాటి ఆలోచనయేమో, "నీ దేవుడు చాలా చిన్నవాడు"[2] అనే రచనను వ్రాయడానికి ఏండ్ల క్రితం జె. బి. ఫిలిప్స్‌ను ప్రేరేపించింది. సహాయం లేకుండ తగినంత పెద్దగా దేవుని గ్రహించడం అసాధ్యం. దేవుని స్వభావాన్ని తీక్షణంగా ఆలోచించ డానికి మానవాళికి వినయం అవసరమై ఉంటుంది. దేవుని గూర్చిన అత్యున్నతమైన మన గ్రహింపు తన మహిమైశ్వర్యపు పరిపూర్ణతలో ఉన్న దేవుని ఔన్నత్యాన్నీ లేశమాత్రాన్నే వివేచింపగలదు (1 తిమోతి 6:16; 1 యోహాను 4:12).

మూడవది, మన జీవితాలకు మహా గొప్ప సవాలు దేవుని గ్రహించడానికి ప్రయత్నిం చడమే. దేవుని గూర్చి ఆలోచించే ప్రతి వ్యక్తి ఆయనను పరిమితి విధానంలోనే ఆలోచిస్తాడు. మనం ఒంటరిగానే ప్రయాసపడేవారమైతే, అధిరోహింప శక్యముకాని దానితో పోరాడు తున్నట్టు అంతరంగంలోనే గ్రహిస్తాం. లేఖనాలు దీన్ని స్థిరపరస్తున్నాయని బైబిలు పాఠకులలో ప్రతి ఒక్కనికి తెలుసు (యెషయా 55:8, 9 చూడు).

అప్పుడు, మనం ఏమి చేయాలి? మన వ్యక్తిగతమైన అసమర్థతలను, మన హద్దులను మనం ఒప్పుకుందాం. మన సొంత మూలాధారాలను మించిన వాటిని ఉపయోగించు కుందాం, మరియు రండి మన వివాదము తీర్చుకుందము అనే దేవుని ఆహ్వానాన్ని అంగీకరిద్దాం (యెషయా 1:18). ఈ రచనలో, దేవుని స్వభావము, ఆయన మనతో ఎలా బాంధవ్యం కలిగియుంటాడు, మనం ఆయనతో ఎలాటి సంబంధం కలిగియుండాలి అనే వాటిని చదువుదాం. కలిసి కట్టుగా చేసే మన ప్రయాసలకు యిది ఉత్సాహ పూరితమైన సాహసంగా ఉండాలి.

సూచనలు

[1]దేవుడు “అతీతుడైయుంటాడు” లేదా సృష్టియొక్క “పరిధులు దాటి” యుంటాడు [2]J. B. Phillips, *Your God Is Too Small* (New York: Macmillan Co., 1961).